- మోసపూరిత మాటలు నమ్మొద్దు
- సంక్షేమ పాలన చూసి జోరుగా చేరికలు
- ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ గ్యారంటీ
- దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం
- ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్‌రెడ్డి, అంజయ్యయాదవ్, నరేందర్‌రెడ్డి

# భారీ చేరికలతో.. బీఆర్ఎస్ పటిష్టంగా..

**బీఆర్ఎస్‌లో చేరిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**



వికారాబాద్ : కొత్తగడి మున్సిపల్ పరిధికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, అక్టోబర్ 25 : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే అనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని కొత్తగడిలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. గ్రామలు, పట్టణాలు అభివృద్ధి చెందాయన్నారు. గత పాలకులు పాలించినా అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు సమన న్యాయం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్, కృష్ణ, కృష్ణారెడ్డి, పుష్పలతారెడ్డి, సురేశ్, కిరణ్‌పటేల్, నాయకులు రాజమల్లు, విజయ్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను వివరించాలి

షాద్‌నగర్ : కొందుర్గు మండలంలోని చిన్నఎల్కిచర్ల, కొందుర్గు ఎస్సీ కాలనీలకు చెందిన కలీం, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, పోమాల రత్నయ్య, గంట్ల బంటి, రామగల్ల రత్నం, బీమారం కృష్ణయ్య, సామ్యూల్, మఠం గారి సామ్యూల్‌తో పాటు సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రూ.400లకే వంట గ్యాస్, రైతు బంధు ద్వారా ఎకరానికి రూ.16వేలు, ఆరోగ్య బీమా, అన్నపూర్ణ పథకం ద్వారా ఇంటింటికీ సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి రూ. 3వేల వంటి ఎన్నో సంక్షేమ పథకాలు మనందరికి రానున్నాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల మోసపూరితమైన మాటలను నమ్మొద్దని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని ఎమ్మెల్యే కోరారు.



షాద్‌నగర్ : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన చిన్నఎల్కిచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

మర్పల్లి : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమమని వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నుంచి 40 మంది నాయకులు ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీకి చెందిన ప్రశాంత్, కాంగ్రెస్‌కు చెందిన మాజీ వార్డు సభ్యులు శంకరయ్య, చిన్న, ప్రశాంత్, నర్సింహులు, ప్రభు, సుభాష్, ఇబ్రహీంతో పాటు 40 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీవి ఎన్నికల పథకాలే..

పరిగి : దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలనందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోవిందాపూర్ నుంచి 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, చౌడాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దేశమోని లక్ష్మయ్య, ఎస్.రామచంద్రి, పి.వెంకట్‌రాములు, ఎస్.గోపాల్, ఎస్.నవీన్, జి.గోపాల్, కె.రాములుతోపాటు 70 మంది, చౌడాపూర్ మండలం ఈర్లవాగుతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు కె.శ్రీనివాస్, జె.గోపాల్, భరత్, బాబు, రవి, రాంచందర్‌లతోపాటు 90 మంది, మహ్మదాబాద్ మండలం చౌదర్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డె రాజు, కావలి పెద్ద భీమయ్య, రాంజానాయక్, రూప్‌సింగ్, చారి, వెంకట్‌నాయక్‌లతోపాటు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు సమీర్‌తోపాటు ఆయన అనుచరులు 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలపుడే పథకాలు ప్రకటించడం, ఆరు నెలల్లో వాటికి మంగళం పాడడం పక్కనే గల కర్ణాటక రాష్ట్రంలో చూస్తున్నామని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, కులకచర్ల జడ్పీటీసీ రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.



పరిగి : గోవిందాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులై..

కొడంగల్ : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఏరన్‌పల్లి శ్రీనివాస్ బుధవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొడంగల్ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కృషికి ఆకర్షితులై తెలంగాణ ఉద్యమకారులు శ్రీనాథ్‌సింగ్, బాలరాజుగౌడ్, నర్సింహులు, రాజు, శివ ప్రసాద్‌తో పాటు అన్ని మండలాలకు చెందిన 100 మంది ఉద్యమకారులు, బహుజనులు పార్టీలో చేరినట్లు శ్రీనివాస్ తెలిపారు. పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

### మేము సైతం.. నరేంద్రన్న వైపు..

కోస్గి : కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైపోతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నాయకులందరూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి మండల కేంద్రంలోని బలభద్రాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హనంతు, చెన్నప్ప, జితేందర్, చంద్రయ్య, శ్రీను, ఆనంద్‌గౌడ్, కిష్టప్ప, కృష్ణానాయక్, మదరప్ప, వెంకటయ్యతోపాటు 70మంది ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

### కలిసికట్టుగా కృషిచేయాలి

బొంరాస్‌పేట : మండలంలోని ఎన్నెమీదితండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 100 మంది బుధవారం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలుకార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులున్నారు.



కొడంగల్ : ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న శ్రీనివాస్ తదితరులు

- అప్పుడు నోటుకు ఓటు.. ఇప్పుడు సీటుకు ఓటు
- 2018 ఎన్నికల్లో ఘోర పరాజయం.. 2023లో అదే పునరావృతం..
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల కృషితో కొడంగల్ అభివృద్ధికి భారీగా నిధులు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# రేవంత్.. ముందు నాపై గెలువు

కొడంగల్, అక్టోబర్ 25 : 'నాతో పోటీ చేసే సత్తాలేదు కానీ సీఎం కేసీఆర్‌తో పోటీ నీవే కాదు.. ఎవరి తరం కాద'ని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలకు ఘాటైన విమర్శలు చేశారు. రూ.300ల కోట్లతో పీసీసీ పదవిని కొనుక్కొని, ఇప్పుడు సీట్ల అమ్మకం వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపించారు. గతంలో ఓటుకు నోటు.. ప్రస్తుతం సీటుకు నోటు అన్నట్లుగా రేవంత్ వ్యవహారం కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మొదటిసారి సొంత కారుపై తానే రాళ్లు కురిపించుకొని ప్రజలను నమ్మించి మోసం చేసి సానుభూతి ఓటర్లతో గెలిచినట్లు తెలిపారు. రెండోసారి గుర్నాథ్‌రెడ్డి, విఠల్‌రావుల మధ్య పోటీతో మూడో వ్యక్తిగా బయటపడటం జరిగిందన్నారు. రెండు పర్యాయాలు గెలిచిన దాంట్లో రేవంత్‌రెడ్డి ప్రాబల్యం ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యేగా కొడంగల్ ప్రజలను పట్టించుకోకుండా హైదరాబాద్‌కు పరిమితమై భూకబ్జాలు, బ్లాక్‌మెయిల్ దందాలకు పాల్పడినట్లు ఆరోపించారు. కొడంగల్ అభివృద్ధి తానే చేశానని గొప్పలు చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి చేస్తే కొడంగల్ ప్రజలు 2018లో ఎందుకు ఓటమిపాలు చేశారో ఓమారు తననుతాను ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. సీట్లను అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నట్లు సొంత పార్టీ సీనియర్ నాయకులే ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. నమ్మినవారికి సీట్లు కేటాయించకుండా ఎవరు ఎక్కువ డబ్బులిస్తే వారికి సీట్లు కేటాయించడంతో సీనియర్ నాయకులు రేవంత్‌ను ఛీకొడుతున్నట్లు పేర్కొన్నారు. రేవంత్ ఎక్కడ కాలు పెడితే అక్కడ క్షామం కోరలు చాస్తుందని, పార్టీల భూస్థాపితం ఆయన చరిత్రగా పేర్కొన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా 2018నాటి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకొంటానని అంబేద్కర్ కూడలిలో శపథం చేసిన విషయాన్ని రేవంత్ మర్చిపోయాడని ఎద్దేవా చేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

### వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

మంత్రి కేటీఆర్ దత్తతతో రూ.5, 6 వందల కోట్ల నిధులతో అభివృద్ధి జరిగినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రోడ్డు ఎరుగని ఎన్నో గ్రామాలు, తండాలకు బీటీ రోడ్లు ఏర్పడిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు, 3 కొత్తగా మండలాలు ఏర్పడి ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత చేరువైనట్లు పేర్కొన్నారు. రెండు మున్సిపాలిటీలకు రూ.200కోట్ల నిధుల మంజూరుతో అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. గడిచిన 4 సంవత్సరాల్లో వందల కోట్ల నిధులతో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడటమే కాకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలకు పాటుపడి ప్రజాభిమానాన్ని దక్కించుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ నారాయణపేట జిల్లా చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్ రావుయాదవ్, బొంరాస్‌పేట పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.